# అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ లో చేరిన ఐదు ఆఫ్రికన్ దేశాలు

మే 22, 2017

అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ లో  చేరేందుకు ఈ రోజు డ్జిబౌటి, కోటె ద'ఈవోయిరే, సోమాలియా మరియు ఘనా ISA ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ పై సంతకం చేయగా, రేపు కొమొరోస్ సంతకం పెట్టి తన ధృవీకరణ పత్రాన్ని జమచేస్తుందని ఆశిస్తున్నారు.  నౌరు కూడా తమ ధృవీకరణ పత్రాన్ని జమ చేసింది.  గాంధీనగర్ లో జరుగుతున్న ఆఫ్రికన్ డెవలప్మెంట్ బాంక్ వార్షిక సమావేశపు సైడ్ లైన్స్లో ఒక ISA కార్యక్రమం జరిగింది.  MEA వారు నిర్వహించిన సంతకం మరియు ధృవీకరణ ఉత్సవంలో ఆర్థిక మంత్రి శ్రీ అరుణ్ జైట్లే హాజరయ్యారు.

మొత్తం 30 దేశాలు (బంగ్లాదేశ్, బ్రజిల్, బుర్కినా ఫాసో, కంబోడియా, డెమోక్రెటిక్ రిపబ్లిక్ ఆఫ్ కొంగో, డొమినికన్ రిపబ్లిక్, ఇథియోపియా, ఫిజి, ఫ్రాన్స్, గినీ బిస్సా, ఇండియా, లిబెరియా, మడగాస్కర్, మాలి, నౌరు, నైగర్, రిపబ్లిక్ ఆఫ్ గినీ, సెనెగల్, శేషేల్స్, సుడాన్, తాంజానియా, టోంగా, తువాలు మరియు వనాటు) 15 నవంబర్ 2016 న మరాకేష్ లో ISA ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ పై సంతకాలు చేశాయి (అగ్రిమెంట్ టెక్స్ట్ ఖరారు అయిన 41 రోజుల లోపు, అది దానికదే ఒక రికార్డు).  9 జనవరి 2017 న రవాండా  ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ పై సంతకం చేసి మొత్తం సంతకం చేసిన దేశాల సంఖ్యను 25 కు చేర్చింది.

నవంబర్ 2016 లో ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ ను సంతాకాల కొరకు తెరిచి వుంచిన 7 నెలల లోపే, ISA ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ పై సంతకాలు చేసిన వారి సంఖ్య 31 కు చేరగా, 6 దేశాలు అగ్రిమెంట్ ను ధృవీకరించాయి, అది దానికదే ఒక రికార్డు.  15 దేశాలు ఈ ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ ను ధృవీకరించి జమ చేసిన అనంతరం ISA ఒక చట్టపరమైన యంత్రాంగంగా అమలు లోకి వస్తుంది.

భారత్ మరియు ఫ్రాన్స్ ఈ ఫ్రేమ్ వర్క్ అగ్రీమెంట్ ను మొదటగా ధృవీకరించిన రెండు దేశాలు. ఫిజి కూడా ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసింది మరియు ఈ పత్రాన్ని రాబోయే కొన్ని వారాలలో MEA కు జమ చేస్తుంది.

**నేపథ్యం**

30 నవంబర్ 2015 లో ప్యారిస్ లో జరిగిన UN వాతావరణ మార్పు సమావేశము లో ఈ అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ (ISA) ఇనీషియేటివ్ ను గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోది మరియు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోల్లండే ప్రారంభించారు. సౌర శక్తి వనరులు పుష్కలంగా వున్న దేశాల కూటమి తమ ప్రత్యేక శక్తి అవసరాలు తీర్చుకోవటానికి మరియు గుర్తించబడిన తేడాలను సరిచేసేందుకు అందరిచేత అంగీకరించబడిన ఒక పద్ధతి తో సహకరించుకోవడానికి ఒక వేదికను అందించటానికి ఈ ISA రూపొందించబడింది.

25 జనవరి 2016 న భారత ప్రధాన మంత్రి మరియు ఫ్రాన్స్ అధ్యక్షుడు సంయుక్తంగా అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ ప్రధాన కార్యాలయ భవన పునాది రాయిని వుంచారు మరియు హర్యానా, గురుగ్రామ్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జి (NISE) లో ISA తాత్కాలిక సచివాలయాన్ని ప్రారంభించారు. సచివాలయాన్ని ప్రారంభిస్తూ, మెరుగైన సౌర శక్తి వినియోగం ద్వారా కలిగే సభ్య దేశాల పరస్పర ప్రయోజనానికి అవసరమైన పరస్పర సహకారానికి ఈ ISA ఒక బలమైన సాధనమని భారత ప్రధాన మంత్రి అన్నారు.

ఇందులో సూత్రప్రాయమైన భూమి ఖరీదు తో కలిపి మొత్తం భారత ప్రభుత్వ మద్దతు దాదాపు రూ. 400 కోట్లు (US$ 62 మిలియన్లు) వుంది. దీనిలో రూ 175 కోట్లు (US$ 27 మిలియన్లు) భవన మౌలిక సదుపాయాల్ని నిర్మించటానికి మరియు పునరావృత్త ఖర్చుల కొరకు ఉపయోగించుతారు. ISA పై పునరావృత్త ఖర్చుల ను సభ్య దేశాల, ద్వైపాక్షిక

మరియు బహుపాక్షిక సంస్థలు మరియు తగిన సంస్థలు ఇచ్చే స్వచ్ఛంద విరాళాలు మరియు దీనికై నిర్మించే ప్రత్యేక నిధి పై వచ్చే వడ్డీతో భరిస్తారు. ISA ప్రత్యేక నిధి తయారీ కోసం ఇచ్చే విరాళం కి అదనంగా, ISA సభ్య దేశాలకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జి (NISE) లో శిక్షణ మద్దతు మరియు సోలార్ హోం లైటింగ్, రైతుల కొరకు సోలార్ పంపులు మరియు ఇతర సోలార్ ఉపయోగాలపై ప్రదర్శన ప్రొజెక్టులకు కూడా భారత్ ప్రభుత్వం సంసిద్ధత చూపింది. ఇండియన్ రెన్యువబల్ ఎనర్జి డెవలప్మెంట్ ఏజెన్సీ (IREDA) మరియు సోలార్ ఎనర్జి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (SECI) US$ 1 మిలియన్ చొప్పున ISA ప్రత్యేక నిధికి తమ విరాళం ప్రకటించారు.

ISA కు 121 భావి సభ్య దేశాల కు (కర్కాటక రేఖ మరియు మకర రేఖ ల మధ్య వున్న దేశాలు) అందుబాటులో వున్న అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ యొక్క అంతర్జాతీయ క్రియాశీలక కమిటీ తన సమావేశాలు ప్యారిస్ (1 డిసెంబర్ 2015), అబు ధాబి (18 జనవరి 2016) మరియు న్యూ యార్క్ (22 ఏప్రిల్ 2016) లో నిర్వహించింది. ISC తన నాలుగవ సమావేశాన్ని న్యూ ఢిల్లీ భారత్ లో 5 అక్టోబర్ 2016 న జరిపింది.

న్యూ ఢిల్లీ లో జరిగిన నాలుగవ ISC సమావేశములో ISA స్థాపన పై డ్రాఫ్ట్ ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ ను భావి సభ్య దేశాలకు అందించటం జరిగింది. ISA డ్రాఫ్ట్ ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ పై తమ స్వీకృతి, సూచనలు (ఏవైనా వుంటే), లేక వివరణలు (అవసరమైతే) 17 అక్టోబర్ 2016 లోపల చెప్పమని/కోరమని భావి ISA దేశాలను కోరడం జరిగింది. ISA ను ఒక ఒప్పంద-ఆధారిత సంస్థ గా స్థాపించేందుకు ఖరారు చేయబడ్డ ISA ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ ను సంతకాలకై 7-18 నవంబర్ 2016 లలో మరాకేష్, మొరోకో లో జరిగిన 22 వ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ టు ద ఐక్య రాజ్య సమితి ఫ్రేమ్ వర్క్ కన్వెంషన్ ఆన్ క్లైమేట్ చేంజ్ (COP-22) లో వుంచారు. ఫ్రేమ్ వర్క్ అగ్రిమెంట్ పై భావి సభ్య దేశాల సంతకాలు మరియు ధృవీకరణ ప్రక్రియ ను MEA లోని ఎకనామిక్ డిప్లొమసి విభాగం చూస్తుంది.

భారత ప్రభుత్వం ఆఫ్రికా కు అందిస్తున్న US$ 10 బిలియన్ల లైన్ ఆఫ్ క్రెడిట్ లో ఆఫ్రికా లో సోలార్ ప్రొజెక్టుల కొరకు భారత్ ప్రభుత్వ విదేశీ వ్యహారాల మంత్రాలయం US$ 2 బిలియన్లు వుంచింది.  అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ ఫ్రేమ్ వర్క్ అగ్రీమెంట్ ను సంతకం మరియు ధృవీకరణ చేసిన అన్నీ ఆఫ్రికా దేశాలకు ఈ LOC అందించబడుతుంది.

న్యూ ఢిల్లీ
మే 22, 2017